జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 24 | జనవరి | 2025 ◆ పేజీలు : 11





# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

భువనగిరి మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి హాజరు

పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.

గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

*భువనగిరి జనవరి 23(ప్రజాజ్యోతి)*

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ తోపాటు ఆలేరు భువనగిరి రెండు నియోజకవర్గాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్గా కనుకుంట్ల రేఖ బాబురావు,వైస్ చైర్మన్, డైరక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాలక వర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు ఆలేరు, భువనగిరి, రెండు నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిరంతరంగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలతోపాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ఈనెల 26న అమలు

అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తాం

దేశం లోనే వరి ఉత్పత్తి లో తెలంగాణ అగ్రగామి

గోదావరి జలాలు పాలేరు ద్వారా కోదాడ కి తీసుకొస్తాం

సబ్బండ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం అందించాలి

సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలి

ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు అయితే చర్యలు

--జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



3 లో...

## మోతె తహసీల్దార్ కార్యాలయానికి తాళం...

మోతె ఎమ్మార్వో తీరుపై స్పందించని ఉన్నతాధికారులు



3 లో...

## దివ్యాంగ మహిళకు న్యాయం చేయాలి..

అక్రమాలకు పాల్పడుతున్న మోతె ఎమ్మార్వోని సస్పెండ్ చేయాలి...

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్..



2 లో...

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

దరఖాస్తు చేసుకోనట్లయితే గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు

నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్

ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దు

ఇదే చివరి అవకాశం కాదు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు. ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా గురువారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు,

మిగతా 2 లో...

ఆసుపత్రులను సీజ్ చేస్తాం

చట్ట ప్రకారం చర్యలు

రోగులకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలి

కష్ట సమయంలో మాత్రమే ఏరియా ఆసుపత్రికి పంపించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



3 లో...

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**కోదాడ టౌన్, జనవరి 23 ( ప్రజా జ్యోతి ):**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి గారితో కలిసి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ సైన్యం నుండి జన సైన్యం లోకి వచ్చిన నేత మీ ఉత్తమన్న అని, వారు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం సహచర మంత్రుల ద్వారా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.భవిష్యత్ లో గోదావరి జలాలను పాలేరు ద్వారా కోదాడ కి తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, గోదావరి జలాలను తరలించి కోదాడ, ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేయటమే నా జీవిత లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల వద్దకి పాలన తెచ్చి ప్రజల మధ్యనే లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించేందుకే ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, జాబితాలో పేరు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని మంత్రి తెలిపారు.వ్యవసాయం చేయు భూములకే రైతు భరోసా కింద సంవత్సరానికి ప్రతి ఎకరానికి 12000 అందిస్తామని తెలిపారు.కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తదుపరి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు అందరికి శుభాకాంక్షలు తెలుపుతు రైతు సంక్షేమం కోసం మీరు అంత కృషి చేయాలని సూర్యాపేట, మిర్యాలగూడ, ఖమ్మం మార్కెట్ కమిటీ లను సందర్శించి ఎలా రైతుల సంక్షేమం కోసం పని చేస్తూ ఉన్నాయో తెలుసుకొని ఒక అవగాహన పెంచుకోవాలని తదుపరి కోదాడ మార్కెట్ పరిధిలో ఎలా రైతులు కోసం ఎలా పని చేయాలో నిర్ణయించుకొని వ్యవసాయ శాఖ మంత్రి సహాయం తో అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.వానకాలంలో 66.7 లక్షల ఎకరాలలో 155 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి లో దేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిలబడిందని తెలిపారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, కులగణన లో, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న కానీ, ఇంకా రేషన్ కార్డులు లేని వారు గ్రామ సభలోకానీ తర్వాత ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం లో గానీ దరఖాస్తు చేసుకున్నా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి తెలిపారు.జనవరి 26 నుండి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు నిరంతరం ఇస్తామని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు.రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత అందరికి ఉపయోగపడేలా, సంతృప్తి గా తినేలా ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని మంత్రి తెలిపారు.గత పది యేండ్లు గా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని డబులు బెడ్ రూమ్ పేరుతొ కాల యాపన చేసి ఒక్కరికి కూడా ఇళ్ళు ఇవ్వలేదని ఇందిరమ్మ రాజ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి తెలిపారు.మీరు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటి సారిగా రైతు కూలీలకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకి 12000 ఆర్థిక సహాయం చేస్తమని అన్నారు.గత 30 యేండ్లు గా నా మీద, ఎమ్మెల్యే పద్మావతి గారి మీద చూపెట్టిన ప్రేమ, ఆప్యాయతలలి కృతజ్ఞత తెలియజేస్తూ మీ జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి కి కృషి చేస్తున్నామని కోదాడలో ఈ ఒక్క సంవత్సరం లోనే 100 పడకల హాస్పటల్ నిర్మాణానికి ప్రారంభం చేసుకున్నామని 250 కోట్లతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మించాబోతున్నామని, రోడ్లు, త్రాగు నీరు సాగు నీరు అందిస్తున్నామని ఇలా సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.అవసరం ఉన్న ప్రతి చోట కాలువలు, లిఫ్ట్ లు నిర్మిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ని కోదాడ తీసుకొచ్చి ఆర్ టి సి డిపో ని మోడల్ డిపో గా అభివృద్ధి చేయుటకు 18 కోట్లు మంజూరు చేపించినని మంత్రి తెలిపారు.ఇలా ప్రజా ప్రభుత్వం లో సంక్షేమం, అభివృద్ధి జోదేద్దులుగా పరుగులు తీస్తుందని మంత్రి అన్నారు.కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ రైతుల సంక్షేమం కొరకు నిజాయితీగా పని చేసి మనన్నలు పొందాలని సూచించారు.అంతకుముందు మార్కెటింగ్ అధికారులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, అలాగే డైరెక్టర్ లచే ప్రమాణ స్వీకారం చేపించారు.చైర్మన్ తిరపతమ్మ మాట్లాడుతూ మాపై నమ్మకం తో ఈ బాధ్యత అప్పగించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి కి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారికి ధన్యవాదములు తెలుపుతూ రైతులకి మెరుగైన సేవలు అందించి అంకితభావం తో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేంద్ర శర్మ, మార్కెటింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ మహిళకు న్యాయం చేయాలి

**మోతె జనవరి 23 ( ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మట్టిపల్లి వెంకటాచలం పేరుతో .సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవారం గ్రామ రెవెన్యూలో 7 ఎకరాల 10 గంటల భూమిని ఇద్దరు భార్యలు ఉండగా కేవలం ఒక్క భార్య బిడ్డలకే అక్రమంగా పట్టా చేసిన విషయం తెలిసిందే...దివ్యంగా మహిళకు ఆన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ఈ సమాజంలో దివ్యంగులకు అన్యాయం జరిగితే సహించబోమని ఇట్టి అక్రమం పై ఉన్నతాధికారులు తగు విచారణ జరిపి బాధిత వికలాంగురాలు పూలమ్మ కి న్యాయం చేసి ఇట్టి ఆక్రమానికి పాల్పడిన మోతె తహాశీల్దార్ ని సస్పెండ్ చేసే అంతవరకు నిరసనలు ఆగవని అవసరమైతే ఎమ్మార్వో ఆఫీస్ ముందే టెంట్ వేసుకొని ముట్టడిలు, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వికలాంగుల జాతీయ అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి...)

ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని నిరుపేద కూలీలు 2023– 24 లో ప్రతి నెల 20 రోజులు పని చేసిన ఉంటే రెండు విడుతలుగా 6000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారికి, అలాగే కార్డులలో ఎవరి పేరైనా చేర్చాల్సి వస్తే దరఖాస్తు చేసుకున్న, అర్హత వున్నా ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రజా పాలన,మీసేవ, గ్రామసభల్లో ధరకాస్తూ చేసుకున్న వారందరికీ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వస్తాయని, ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం గుర్తించిన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఇండ్లు, ప్లాట్లు, రాళ్లు, రప్పలు, కొండలు ఉన్న భూములకి రాదని, సేద్యం చేసే వ్యవసాయ యోగ్యమైన భూమికి వస్తుందని ఇవన్నీ నిరంతర ప్రక్రియ అని, ఈ నెల 26 నుండి ఈ నాలుగు పథకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తదితర పథకాల కింద గ్రామ సభలలో చదువుతున్న జాబితా ఖరారు అయినది కాదని స్పష్టం చేశారు. ప్రజా పాలన, ప్రజావాణి, కులగనన, గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే చదవడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏ ఒక్కరికి రేషన్ కార్డు కానీ, ఇందిరమ్మ ఇండ్లు గాని మంజూరు చేయలేదు అన్నారు. కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురికా వద్దన్నారు. రేషన్ కార్డులకు కూడా ఇది వరకే ఈ సేవ, ప్రజా పాలన, మండలాల లో సమర్పించిన దరఖాస్తులు, ప్రస్తుతం కొంతమంది గ్రామసభల్లో కూడా ఇస్తున్నారని వాటిని స్వీకరిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామసభలు అయిపోయిన తర్వాత కూడా వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపిడిఓ కార్యాలయం లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా స్థలం వేరే చోట ఉండి దరఖాస్తు దారు వేరే చోట ఉన్నట్లయితే స్థలమున్నచోటికి దరఖాస్తు బదలాయింపు చేయడం జరుగుతుందని, ఈ పథకాలను నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు మాత్రమే గ్రామసభలు నిర్వహిస్తామని, ఇది చివరి అవకాశం కాదని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్లు చిట్యాల లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ , గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి...)

చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభూత్వం చేయని రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి తన భుజాలపై వేసుకుని 21 వేల కోట్ల రుణమాఫీ చేశారని, విప్లవాత్మకమైన నిర్ణయంతో రైతులు అమ్మిన వడ్లకు 3 రోజుల్లో జమచేశామని అన్నారు. ఈనెల 26న రైతు భరోసా ఎకరానికి 6వేలు,భూమి లేని నిరుపేద కుటుంబానికి ఆత్మీయ,భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తునమని అన్నారు.ప్రభుత్వం పోయిం దని ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్,అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని మండి పడ్డారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలక వర్గం సభ్యులకు దక్కిందని బాధ్యతగా పని చేయాలని సూచించారు. అంతకుముందు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన రుణమాఫీ వారు తీసుకున్న వ్యవసాయ రుణాల వడ్డీలకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికైనా రాష్టానికైన శ్రీరామ రక్ష అని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ,రైతులకు పెద్దపీట వేస్తుందన్నారు. రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ఆరు గ్యారెంటీలను పక్కగా



అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు.ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు భువనగిరి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పదవులను బాధ్యతతో నిర్వర్తించి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మున్సిపల్ చైర్మన్ పొతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,భువనగిరి బర్రె జహంగీర్,నూతన పాలకవర్గ సభ్యులు,ఇతర అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# అనుమతులు ఓచోట... అమ్మకాలు మరోచోట...!

## జీరో ఇసుక దందాను అడ్డుకున్న స్థానికులు

## ఎమ్ వి ఐ కి టిప్పర్ అప్పగింత, కేసు నమోదు

*మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):*

ప్రాజెక్టుల పేరిట అనుమతులు... ఒక్క ట్రిప్పు అక్కడ దిగుమతి.... పది ట్రిప్పులు బ్లాక్ మార్కెట్ కు తరలింపు.... ప్రభుత్వాలు మారినా...ఎన్ని నిబంధనలు పెట్టినా... కాసులు కురిపిస్తున్న అక్రమ ఇసుక దందాకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో జీరో దందాకు పాల్పడుతున్నారంటూ ఇసుక టిప్పర్ ను అడ్డుకున్న స్థానికులు అధికారులకు అప్పగించిన సంఘటన జరిగింది. మర్రిగూడెం మండలం, ఇందుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టు పేరిట అనుమతులు పొంది జాజిరెడ్డిగూడెం ఇసుక ర్యాంపు నుండి లోడైన ఇసుక టిప్పర్ ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా మిర్యాలగూడ కు చేరుకొని ఇసుక వ్యాపారానికి ప్రయత్నిస్తుండటంతో స్థానిక వ్యాపారులు గమనించి అడ్డగించారు. ఈ సందర్భంగా స్థానికులు కిరణ్ తదితరులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన





ఇసుక వ్యాపారులు అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిబంధనలు అనుసరిస్తూ కాళేశ్వరం తదితర ప్రాంతాల నుండి ఇసుక తీసుకువచ్చి పట్టణ ప్రజలకు న్యాయమైన ధరకు విక్రయిస్తున్నామని, కానీ కొందరు అక్రమ దందాకు తెరలేపి ఎక్కడో ప్రాజెక్టుల పేరిట అనుమతులు తీసుకొని అడ్డదారుల్లో మిర్యాలగూడ తరలిస్తూ తక్కువ రేటుకు విక్రయిస్తూ మా పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిబంధనల మేరకు



లారీలో పరిమితి మేరకు ఇసుక తీసుకువస్తున్నామని,కానీ జీరో దందారాయుళ్ళు టిప్పర్లలో సామర్థ్యానికి మించి టన్నులకొద్దీ అదనంగా తరలించుకు వచ్చి ఏదేచ్ఛగా జీరో దందా కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పరిమితి కి మించి ఎక్కువ టన్నుల లోడుతో ఉన్న టిప్పర్ను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎం.వి .ఐ లాల్ కోట వీరస్వామి మాట్లాడుతూ ఇసుక టిప్పర్ పరిమితి కి మించి 15 టన్నుల ఎక్కువ సామర్థ్యం ఉండటంతో టిప్పర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రజా ఉద్యమాలతో పాలకుల విధానాలను ఎండగడతాం...!

## 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఎం రాష్ట్ర మహాసభలు

## – గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణలో తమ్మినేని

*మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):*

పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గురువారం గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరయ్యారు.తొలుత ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే సిపిఎం జెండాను కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. అక్కడి నుండి రాజీవ్ చౌక్ మీదుగా రామచంద్ర గూడెం లోని గాదె శ్రీనివాసరెడ్డి స్తూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత చేయడం ఎవరి తరం కాదని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. అమెరి





కాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని కొందరు భావించారని కానీ, దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడే అవకాశం ఉందని అన్నారు . ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయినా స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలుజరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగ ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిల పక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికా



వాల్సి వస్తుందని చెప్పారు. ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, వీరేపల్లివెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్,శశిధర్ రెడ్డి, వరలక్ష్మి,పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్ గాదె శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు గాదె పద్మ, ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు రిజిస్టర్ లను, డెలివరీల రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలని, అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, లేనట్ల యితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రతిరోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నది? ఎలాంటి జబ్బులతో వస్తున్నది? ఆమె అడిగి తెలుసు కున్నారు. అంతేగాక ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసు పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసు కోవడమే కాకుం డా, ఆసుపత్రులను సీజ్ చేస్తామని, అంతేగాక అలా చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చ రించారు ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు అం దిం చాలని, ముఖ్యంగా ప్రసవాలకు సం బంధించి హైరిస్కు కేసులను జాగ్రత్త గా చూడాలని, అవసరమైన కష్ట సమయంలో మాత్రమే ఏరియా ఆసు పత్రికి పంపించాలని, అవసరం లేకున్నా పంపించకూడదని తెలిపారు.

# పాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం అందించాలి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

కుక్కకాటు, పాముకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని, కుక్క, పాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఇటీవల కాలంలో కుక్కకాటు, పాముకాట్లు ఎక్కువ అయ్యాయని, అలాంటివారికి తక్షణ వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పై ఉందని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రసవాల సంఖ్యను పెంచాలని, మరీ ముఖ్యంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాత, శిశు సంరక్షణ చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. వైద్యులు, నర్సులు సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు గైర్హాజరవ్వవద్దని, ఒకవేళ గైరు హాజరైనట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని సౌకర్యాలను తదితరులను పరిశీలించారు.

# మోతె తహసీల్దార్ కార్యాలయానికి తాళం

*మోతె జనవరి 23 ( ప్రజా జ్యోతి ):*

సూర్యాపేట జిల్లా మోతె మండల తహశీల్దార్ కార్యాలయానికి గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన మండల ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.మోతె తహశీల్దార్ సంఘమిత్ర అక్రమంగా 7 ఎకరాల 10 గుంటల భూమిని పట్టా చేశారనే ఆరోపణలు రావడంతో మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.ఇంతలోనే పని దినాల్లో కార్యాలయానికి తాళం వేసి ఉండటం గమనార్హం.ప్రజాపాలన కార్యక్రమాల దృష్ట్యా అధికారులు అందుబాటులో లేకున్నా కార్యాలయాలు మాత్రం తెరిచే ఉండాలి కదా అని పలువురు చర్చించుకుంటున్నారు.

# ఈ నెల 30 వరకు పింఛన్ల పంపిణీ

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నేటి నుండి ఈ నెల 30 వరకు ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు శేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విషయాన్ని పింఛన్దారులు గమనించి సూచించిన తేదీలోగా పింఛన్లను పొందాలని తెలిపారు.

## నేతాజీ ఆశయ సాధన కోసం యువత ముందుండాలి..

### ఎ ఐ ఎఫ్ బి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ పరంగి రాము

### స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం



*మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):*

స్వాతంత్ర పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించేందుకు యువత ముందుండాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ పరంగి రాము అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నేతాజీ 129వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం ఆనాడు ఏవిధంగా పోరాటం చేశారో, ప్రస్తుత దేశ పరిస్థితుల పట్ల యువకులు అవగాహన పెంచుకొని సమస్యలపై పోరాడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ తరపున అన్ని స్థానాలకు పోటీ చేస్తామని అన్నారు. ఆశావాహులు ఎవరు ఉన్నా తమను సంప్రదిస్తే పార్టీ తరపున అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి శాంతి కుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, కడ మంచి సీతమ్మ, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఎండి జలీల్, ఎస్కే జావీద్, పర్సన బోయిన వెంకటేశ్వర్లు, నాగయ్య, మచ్చ ప్రభాకర్, రామకృష్ణ, విజయ్ వెంకన్న సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ ఆలోచనా విధానం, పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలి : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



*మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):*

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచనా విధానం, పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అన్నారు. నేతాజీ 129వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ నగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేసి బ్రిటిష్ వారితో నేతాజీ చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలన్నారు. సమస్యల పట్ల యువత నేతాజీ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. నేతాజీ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఊరేగింపుగా విగ్రహం వద్దకు చేరుకున్నారు. బిస్కెట్లు పంపిణీ చేశారు. నేతాజీ జీవిత చరిత్ర పై వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి,ఎంఈఓ బాలు నాయక్, ఉపాధ్యాయ బృందం భీమ్లా నాయక్, శ్రీపతి శ్రీనివాస్, నూరి బేగం, అలివేలు,సునీత, కళ్యాణి, వసంత, శోభ, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్,గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్

*తుంగతుర్తి, జనవరి 23, (ప్రజా జ్యోతి):*

మోసపూరితమైన యాప్ లతో అత్యాశకు పోయి డబ్బులు పెట్టి మోసపోవద్దనీ తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీను నాయక్ ఉన్నారు. గురువారం తుంగతుర్తి సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ...సైబర్ నేరాల పట్ల సర్కిల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఆన్లైన్,గొలుసు కట్టు,మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లి మోసపోవద్దనీ పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు.కొన్ని గంటల్లో,ఒక రోజు లోనే,వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ,ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఏర వేస్తున్నారని,ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్టూడెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు,మధ్యతరగతి



ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో,నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్గా జాయిన్ అయ్యి వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీ తో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు.సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్లు స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు. చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్ గా నడుపుతారని భారీ లాభాలతో పాటు లగ్జరీకార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు.సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్ లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని అన్నారు. అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని

*చిట్యాల జనవరి 23 ప్రజా జ్యోతి*



అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని, అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆమె కోరారు.

## దరఖాస్తులు నిరంతర ప్రక్రియ



*చిట్యాల జనవరి 23 ప్రజా జ్యోతి*

సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి అన్నారు. పురపాలికలోని 9, 10, 11 ,12 వార్డులలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెమిడాల లింగస్వామి, శిలువేరు మౌనిక ల ఆధ్వర్యంలో గురువారం జరిగిన వార్డుల సభలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, శ్రీ కనకదుర్గ గుడి ఛైర్మన్ మారగోని ఆంజనేయులు, ఏర్పుల పరమేష్, ఎద్దుల పూరి కృష్ణ, కోనేటి కృష్ణ, శిలువేరు శేఖర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు వార్డుల ప్రజలు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన మహిళా శిశు సంక్షేమ సెక్రటరీ



*చిట్యాల డిసెంబర్ 23 ప్రజాజ్యోతి*

చిట్యాల పురపాలికలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్ గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం ప్రీ స్కూల్ మెటీరియల్ను, చిన్నారులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. కేంద్రం నిర్వహణ పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లు అపర్ణ, దాడి అరుణ ఉన్నారు.

## న్యాయం చేయాలనీ మంత్రికి వినతి పత్రం అందజేత

*భువనగిరి,జనవరి 23. (ప్రజాజ్యోతి)*



చేనేత ఔలి శాఖ మంత్రి తుమ్మల , నాగేశ్వర రావుకు పవర్ లూమ్స్,మరియు చేనేత కార్మికులను ఇబ్బందికి గురి చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని పద్మశాలి చేనేత కార్మికులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెరుగు లక్ష్మి నారాయణ మాట్లాడుతు, భువ న గిరి పట్టణంలోని,అర్బన్ కాలనీలో గత,40 సంవత్స రాలుగా చేనేత వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని అర్బన్ కాలనీలోని,తన నివాసమందు ఒక పౌర్ణమి నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించు కుంటున్నానని అన్నారు. కొంతమంది కక్ష కట్టి ఆ పవర్ నుంచి వల్ల కాలుష్యం ఏర్పడుతుందని అధికారులకు ఫిర్యాదు,చేసి పవర్ రూం ను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.ఇట్టి విషయంపై సరియైన న్యాయం చేయాలని చేనేత కార్మికులను ఆదుకో వాలని తెలంగాణ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేడుకున్నామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేసి సత్వర న్యాయం అందజేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**వలిగొండ జనవరి 23(ప్రజాజ్యోతి)**

రైతుల అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.గురువారం మండలకేంద్రం లోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన స్థానిక వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చే సిన ఆయనకు స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం లు పాల్గొని ఆయనకు కోలాట బృందం మ హిళ లు, బోనాలు, ల ంబాడ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా గజ మాలతో స్వాగతం పలికి మెయిన్ రోడ్డు నుండి ఫంక్షన్ హాలు వరకు భారీ ర్యాలీతో వెళ్లి ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమా వేశంలో నూతన పాలకండలి సభ్యులు ఛైర్మెన్ భీమా భూక్యానాయక్,వైస్ ఛైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు గుండు దానయ్య, జక్క దామోదర్ రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మా, ఉక్కుర్తి చెంద్రయ్య, బోయిని యాదయ్య,గజ్జెనపెల్లి నరేందర్ రెడ్డి, దిండిగల్ల సత్తయ్య, కర్నాటి లింగ స్వామి, పెద్దగోని వెంకటేశం, తౌటం నరహరి, నాగేల్లి కృష్ణ మూర్తి, చిట్టెడి వెంకట్రాం రెడ్డి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులను విస్మరించారని,సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చా లని సంవత్సర కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా 2 లక్షల రుణ మాఫీకి 31 లక్షల కోట్లలో రెండు లక్షల కోట్ల నిధులు విడుదల చేసి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణ మాఫీ చేశారని, ఈ ప్రాంత సాగు నీటి కాలువలకు 500 కోట్ల నిధులు మంజూరు చేశారని,రైతు బంధు కింద 7625 కోట్ల నిధులు రైతులకు అందజే శారని, రైతులకు సబ్సీడీ కింద వ్యవ సాయ పరికరాలు అందజేయాలని 1000 కోట్ల నిధులు విడుదల చేశా రని,ఈ ప్రాంత రైతులకు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి మార్కెట్లలో గోదాముల నిర్మాణానికి ఈ రోజే 2 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగులు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి 3 రోజులలో రైతుల కాతాలలో డబ్బులు జమచేసామని, సన్నదాన్యానికి క్వింటాలుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా అందజేసామని అన్నారు.రైతులు వ్యవసాయ భూము లలో ఆయిల్ ఫామ్ లు సాగుచేసుకొని ఆర్ధికంగాఎదుగాలని సూచించారు. ఈ నెల 26 న రైతు భరోసా,ఇంది రమ్మ ఇల్లు రేషన్ కార్డులు,భూమిలేని రైతు కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేళా రూపాయల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తామని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్స రాలు ఒక్క రేష కార్డు కూడా ఇవ్వలే దని అన్నారు. ప్రస్తుతం సంక్షేమ పథ కాలలో లబ్దిదారుల ఎంపికకు గ్రామా లలో గ్రామ సభలు నిర్వహిస్తుంటే గిట్టనివారు గ్రామాలలో అడ్డుకుంటు న్నారని అన్నారు.ఎవరు అడ్డుకున్న ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత కష్టమైన నెరవేర్చి తీరుతామని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, రైతులకు సాగు నీటి ఎద్దడి తీర్చడానికి ఈ ప్రాంత సాగు నీటి కాల్వలు బునాదిగాని కాల్వ కు 269 కోట్లు, పిలాయి పెల్లి కాల్వకు 95 కోట్లు, ధర్మారెడ్డి పల్లె కాల్వకు 165 కోట్ల నిధులు మంజూరు చేయించా మని కాల్వ అభివృద్ధి చేస్తామని,కా ల్వలు అభివృచేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని అన్ని రంగా లలో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి సహకారంతో బిటి రోడ్లు మం జూరు చేయించానని, సంగెం వద్ద శిథిలావస్థలో ఉన్న మూసి వంతెన ను నూతన వంతెన మంజూరు చేశా రని, మూసి ప్రక్షాళనకై వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మూసి వద్ద గల భీమా లింగానికి వలయా నిర్మాణానికి 2 కోట్ల నిధులు మంజూరు చేశారని, భువనగిరి చిట్యాల రోడ్డును 4 లైన్ల రోడ్డుగా నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని, ఈ ప్రాంతం లోని రైతులకు మూసి ద్వారా వచ్చే కలుషిత నీటితో ఏర్పడే సమస్యల పరి ష్కారానికి మూసి ప్రక్షాళన చేపట్టి గోదావరి జలాలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్ర మంలో భువనగిరి మునిసిపల్ ఛైర్మెన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధా లయ ఛైర్మెన్ ఆవేశ్ చిస్తీ,టీపీసీసీ కార్య దర్శి కాసుభా శ్రీనివాస్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి ఆనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సతి రెడ్డి, మాజీ ఎంపిపిలు బడుగు సత్యనారాయణ, చిట్టెడి జనా ర్ధన్ రెడ్డి, నూతి రమేష్,గుట్టం లక్షమా రెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి, గరిసే రవి, బతిని సహదేవ, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో భువనగిరి మున్సిపాలిటి

**– బట్టుపల్లి అనురాధ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**




**భువనగిరి,జనవరి 23 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి,మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,బట్టుపల్లి అను రాధ అన్నారు.గురువారం భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో సిపిఎం పట్టణ కమిటీ మరియు అర్బన్,కాలనీ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిం చిన నిరాహార దీక్షలను ప్రారంభించి వారు మాట్లాడారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాల నీగా పేరుగాంచిన,అర్బన్ కాలనీ అభి వృద్ధికి ఆమడ దూరంలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో పరిపాలించిన టిఆర్ఎస్,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వాలు,అర్బన్ కాలనీలో సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్న కనీసం ప్రజా ప్రతినిధులు,కానీ అధికారులు గానీ,అర్బన్ కాలిని అభివృద్ధి విష యంలో నోరు తెరిచే పరిస్థితి లేదని వారు అన్నారు. అదేవిధంగా,కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభ లలో ప్రజా సమస్యలు పరిష్కారం మాట,పక్కకు పెడితే నూతన సమ స్యలు వెలుగులోకి వస్తున్నాయని ప్రజా పాలనను ప్రజలు స్వీకరించే పరిస్థితి లేదని వారు అన్నారు.అర్బన్ కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిం చాలని,ప్రజలకు ఇబ్బంది లేకుండా అండర్పాస్ రోడ్డును నిర్మిం చాలని,ఒకటవ వార్డులో ఫేస్,టూ లో వాటర్ ట్యాంక్ మరియు వాటర్ పైప్లైన్ ఇంటింటికి,నల్ల సౌకర్యం కల్పించాలని అదేవిధంగా స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని,అర్బన్ కాలనీ నుండి పోచమ్మ టెంపుల్ మీదుగా ముత్తిరెడ్డిగూడెం వెళ్లే మార్గంలో బీటీ రోడ్డు నిర్మించాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు మంజూరు చేయాలని అర్హుల ఎంపికలో రాజ కీయ జోక్యం ఉండకూడదని వారు సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల రాజు,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంక టేష్, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు ఎండి సలీం ఈర్ల రాహుల్, దీక్ష లలో, ఎస్కే రియాజ్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, ఎండి నిహాల్, హరీష్ కుమార్, జావేద్, ఫయాజ్ దీక్షలలో కూర్చోవడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

### అంగన్వాడి కేంద్రం చిన్నారుల చదువుకి తొలిమెట్టు



**చింతపల్లి జనవరి 23 (ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలం మధనాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం కల్పన కుమార్తె అయినా వేదశ్విని అనే చిన్నారికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ మమత తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సూపర్వైజర్ సుగుణ పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు గాని అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకొనటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మమత, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం...

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**వలిగొండ జనవరి23(ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలం దరికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం మండలం లోని నాతళ్లగూడెంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మ కంగా రైతు భరోసా, భూమి లేని రాతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను ప్రారంభిం చనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిం దని, ప్రజా పాలనలో నమోదు చేయని వారు గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని పేర్లు రానివారు అదర్యపడొద్దని ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాలలో పేర్లు నమోదు చేయించుకోవాలని వాటిని పునః పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు అందజే స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎంపిం కేదారీశ్వర్, ఆరై లు మనోహర్, కర్ణాకర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### సిపిఎం తెలంగాణ నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**చిలుకూరు జనవరి 23 (ప్రజా జ్యోతి):**

స్థానిక చిలుకూరు మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా సిపిఎం నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనవరి 25 26 27 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరిగే తెలంగాణ సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి. ఈ మహాసభలు 25న భారీ బహిరంగ సభ ర్యాలీ ప్రదర్శన జరుగుతున్నది. ఈ బహిరంగ సభకు సిపిఎం బులిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ వృధాకరత్ బి వి రాఘవులు హాజరవుతున్నారు ఈ మహాసభలో కార్మిక కర్షక రైతు ప్రజా సమస్యలపై ఉద్యమాలు రూపొందించడం కోసం శిక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జె. నరసింహారావు, నాగేటి రాములు, పిల్లి వీరమల్లయ్య నాగటి నాగయ్య, తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు



*భువనగిరి, జనవరి 23, ప్రజాజ్యోతి*

గురువారం రోజున భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన సదస్సు, నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్. హమీద్ పాశ,పాల్గొని వారు మాట్లాడుతూ,సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలని,దీని ద్వారా ప్రతి మనిషికి ఆకస్మికంగా అవసర పడే ఈ సిపిఆర్ ప్రక్రియ ద్వారా వైద్యం అందించవచ్చు అని ఈ సందర్భంగా వారన్నారు సిపిఆర్,అనేది మనిషికి హాట్ స్ట్రోక్ వచ్చినప్పుడు ప్రధమ చికిత్స,ద్వారా బ్రతికించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ప్రస్తుత సమాజంలో హార్ట్ ఎటాక్ అనేది సాధారణం అయిపో యినదని అది వయసుతో నిమిత్తం,లేకుండా ఎప్పుడైనా రావచ్చు అని దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై,అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి,వైద్య అవసరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవరుచుకోవాలని వారు అన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి,తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కమిటీ డైరెక్టర్ సుజాఉద్దీన్,సభ్యులు ఎండి. జానీ మొయినోద్దీన్ ఒగ్గు క్రిస్టోఫర్, జ్ఞానేశ్వర్,కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ.వెంకట రాజు ఉపాధ్యాయులుజి.సంపత్ వెంకటేష్,బి,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి



*నాంపల్లి, జనవరి ,23(ప్రజా జ్యోతి ):*

మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన మంటిపల్లి యాదయ్య ఇంటి ఆవరణలో ఉన్న తొమ్మిది గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందడం జరిగింది. కుటుంబీకులు, స్థానికుల వివరాల ప్రకారం గ్రామంలో కుక్కలు విచ్చలవిడిగా ఇళ్లల్లోకి చొరబడి పిల్లలను, పెద్దవాళ్ళను భయాందోళనకు గురి చేస్తున్నాయని, గొర్రె పిల్లలను హతమార్చాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల భారీ నుండి ప్రజలను, సాధు జంతువులను కాపాడాలని కోరారు. సుమారుగా రూ.45 వేల నుంచి 50వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు యాదయ్య తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ నుంచి సహాయం అందేలా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణ కుమారి కి తెలిపినట్లు కుటుంబీకులు తెలిపారు.

# ఆందోళన వద్దు... నాదీ హామీ..!

**జాబితా లో పేరు లేనివారు అధికారులకు దరఖాస్తు ఇవ్వండి**

**పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**– ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

*మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):*

జాబితాలో పేరు లేదని ఆందోళన చెందవద్దు... అర్హులైన ప్రతివారికి పథకం అందేలా చేయటం నా బాధ్యతగా తీసుకుంటా... లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బీఎల్ఆర్ ) గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు, అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జరిగిన గ్రామసభల్లో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో సంక్షేమ పథకాల దుర్వినియోగం జరిగిందని




తిరిగి అదే పరిస్థితి కొనసాగకుండా తమ ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ లబ్ధిదారుల ఎంపికపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందే లక్ష్యంతో గ్రామసభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. జాబితాలో పేరు రాని వాళ్ళు తిరిగి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రతిపక్షాలు పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మవద్దని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి పథకం అందించే హామీ తనదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కట్టెబోయిన రామలింగం యాదవ్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## క్రీడలతో శారీరక ఎదుగుదల.!

**ఎంఈఓ గూండా కృష్ణమూర్తి**



*హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి ) :*

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడాల ద్వారా శారీరక ఎదుగుదల ఉంటుందని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు.గురువారం హాలియా పట్టణంలోని టైమ్ పాఠశాలలో యానివల్ స్పోర్ట్స్ మీట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో దోహద పడుతాయని అన్నారు.క్రీడల్లో రాణించినట్లయితే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచినట్లయితే చక్కని భవిష్యత్తు నాయకత్వ లక్షణాలు వస్తాయని చెప్పారు.కార్యక్రమంలో డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కోసమే సంక్షేమ పథకాలు



*హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి )*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మేలు కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. . గురువారం హాలియా మున్సిపల్ పరిధిలోని 3,7,11 వార్డులలో దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఏడవ వార్డు సభలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు లబ్ధి పొందాలన్న లక్ష్యంతో ప్రజలు మోసపోకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని పేర్కొన్నారు.అర్హులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.రామచంద్రా రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, వైస్ చైర్మన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కౌన్సిలర్ లు అన్నేపాక శ్రీనివాస్,వర్ర వెంకటరెడ్డి,నకిరేకంటి సైదులు మాదిగ,ఆయా వార్డుల అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముష్టిపల్లి లో స్వపరిపాలన దినోత్సవం

*నాంపల్లి, జనవరి,23(ప్రజా జ్యోతి ):*

మండలంలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు వివిధ పాత్రలు పోషించి విధులు నిర్వహించారు. కలెక్టర్ గా రాణి, జిల్లా విద్యాశాఖ అధికారిగా వసుంధర, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పవన్ బాబు స్వపరిపాలన దినోత్సవం వేడుకల్లో పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టులు బోధించారు. తదనంతరం సమావేశం ఏర్పాటు చేసి తమ అనుభూతులను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు రమాదేవి, సుధాకర్ రెడ్డి, కృపాచారి, వీరయ్య, రాజేశ్వరి, దామోదర చారి, విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం



*నాంపల్లి, జనవరి,23(ప్రజా జ్యోతి ):*

క్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి పెంపొందిస్తాయని టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లకొండ రమేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని మెల్లవాయి గ్రామములో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ముగిసాయి. ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా ఎవర్ గ్రీన్ టీం, ద్వితీయ విజేత మెల్లవాయి టీమ్, తృతీయ విజేతగా పసునూరు టీమ్ విజేతలుగా నిలిచాయి. మొదటి బహుమతి రూ. 50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు విజేతలకు టోర్నమెంటు దాతలు నగదు బహుమతి , షీల్డ్స్ ,మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలు ఆత్మస్థైర్యం నింపుతాయని, మానసిక ప్రశాంతతను, పొందవచ్చని, స్నేహ సంబంధాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దాత వడ్లకొండ రమేష్ యాదవ్, ద్వితీయ బహుమతి దాత పల్సా నరసింహ గౌడ్, చేపూరి సీతారాములు, తృతీయ బహుమతి దాతలు పల్స సైదులు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్, క్రీడాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర ఉద్యమ నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నివాళులు

**బీజేపీ నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు**



**నడిగూడెం, జనవరి 23, ప్రజా జ్యోతి:**

వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఉవ్వెత్తున లేచిన అగ్ని కణం.. అణువణువునా దేశభక్తిని నింపుకుని స్వేచ్ఛావాయువులకై చెలరేగిన చైతన్య పవనం.. "ఆజాద్ హింద్ ఫౌజ్" ను స్థాపించి ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగులై ప్రేలిన విప్లవ వీర కిషోరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు అని అన్నారు.... ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు రౌతు కళ్యాణ్, కేశ గాని పాపయ్య, నూక బొంగు గురవయ్య, బూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ వినోద్, దార్ల సతీష్, ఆనంద్, రామకృష్ణ శ్రీధర్ బిక్షమా రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు

# అంగన్వాడీ పిల్లలకు బట్టల పంపిణీ,ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజా జ్యోతి ):**



మిర్యాలగూడ మండలంలోని యాద్గారి పల్లి లో గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు బట్టలు అందజేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా అంగన్వాడి, ప్రైమరీ,హైస్కూల్ లో జరిగే క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేసేందుకు తన వంతు సహకారంగా ఇంకా ఏమి ఉపేందర్ రెడ్డి ఆర్థిక సహాయం చేస్తూ చెక్కును ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ అప్పనబోయిన వెంకటయ్య, వెంకటమ్మ కోటేశ్వరరావు, నక్క నాగేష్, రామకృష్ణ, రవి పాఠశాల అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్,డైరీ లను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బట్టి



**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):**

హైదరాబాదులోని ప్రజాభవన్ నందు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ లను గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కేతావత్ గోవిందు నాయక్, మోతిలాల్ నాయక్, నల్గొండ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ వారికి గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ఫిబ్రవరి 15 న సేవాలాల్ జయంతి రోజున సాధారణ సెలవు ప్రకటించాలని వినతిపత్రం అందజేశారు.భట్టి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కొరకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీయుఎస్ రాష్ట్ర నాయకులు భగ్గులాల్ నాయక్,రఘు నాయక్,రాజు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట ధ్రువతార గట్టు గోపాలకృష్ణయ్య ఆశయాలు కొన నసాగిస్తాం...

**సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ..**



**నడిగూడెం, జనవరి 23, ప్రజా జ్యోతి:**

నడిగూడెం:భూమి కొరకు, భుక్తి కొరకు వెట్టి చాకిరీ విముక్తి కొరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాటనికి నాంది పలికింది తెలంగాణ పోరాట ధ్రువతార కామ్రేడ్ గట్టు గోపాలకృష్ణయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోని గట్టు గోపాలకృష్ణ గారి స్థూపం వద్ద ఆయనకు నివాళులర్పించి ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల మంది అమర వీరులు ప్రాణాలు అర్పించారు...10 లక్షల ఎకరాలు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కులం, మతం, రంగు పూసి హిందూ ముస్లీం ల పోరటంగా చిత్రించే పనిని బిజెపి చేస్తుందన్న ఆయన అన్నారు. దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని బెల్లంకొండ సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీనివాస్ ఎస్కే మస్తాన్ గ్రామ శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య షేక్ సర్దార్ హుస్సేన్ పుచ్చ అంజయ్య గార్లపాటి వెంకటరెడ్డి రణబోతు సతీష్ రెడ్డి చింతలపాటి వెంకన్న సమీర్ వంశి నారమ్మ పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

**నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు**



**ఆలేరు, జనవరి 23 (ప్రజాజ్యోతి ):**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ మాట్లాడుతూ రాబోయే తరాలకు నేతాజీ దేశ విముక్తి కోసం ఆయన చేసిన పోరాటాలను యువతకు తెలియజేస్తూ దేశంపై ప్రేమ, త్యాగం తెలియజేస్తూ దేశ అభివృద్ధికి యువత పాటుపడేలా వారికి దిశా నిర్దేశం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్, జిల్లా నాయకులు బడుగు జహంగీర్, కామిటికారి కృష్ణ, పులిపలుపుల మహేష్, కంతుల శంకర్, సీనియర్ నాయకులు చిలువేరు నరసింహారెడ్డి, వడ్డేమాన్ కిషన్, కళ్లెం రాజు, ఆయిలి సందీప్, బోడుపట్ల రాజశేఖర్, ఎగ్గిడి సంపత్, సుక్కరాజు, ఎలగందుల రమేష్, పగడాల శ్రీనివాస్, బూతు అధ్యక్షులు కటకం వెంకటేష్, ఎలగల వెంకటేష్, గుర్రం నరసింహులు, పరమని స్వామి, మక్సుద్, శర్మ తదితరులు ఉన్నారు.

# నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**భువనగిరి,జనవరి 23 (ప్రజాజ్యోతి )**

భువనగిరి ఇండోర్ స్టేడియంలో నెహ్రూ,యువ కేంద్ర సౌజన్యంతో నవభారత్ యూత్,అసోసియేషన్ ఆధ్వర్యంలో,బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు,బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. బ్యాట్మెంటన్ డబల్ స్లో లో శ్రీహరి,సిద్దార్థ విజేతలుగా నిలిచారు.అదే విధంగా భువనగిరి,స్థానిక ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రభుత్వ హాస్టల్స్,డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు కబడ్డీ వాలీబాల్ అట్లాటిక్స్ లో పాల్గొంటారు. అనంతరం గెలిచిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని నవభారత అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ తెలిపారు,ఈ కార్య క్రమంలో బ్యాట్మెంటన్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

# తిరుమలగిరి సాగర్ లో ఓఎసి సర్వే



**తిరుమలగిరి (సాగర్), జనవరి 23, (ప్రజాజ్యోతి):**

తిరుమలగిరి సాగర్ మండలంలోని సుంకిశాల తండాలో గురువారం మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ ఓఎసీ సర్వేలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు బడిలో చేరి మంచిగా చదువు కోవాలని అన్నారు. గ్రామంలో బడి మానేసిన బాల, బాలికలు ఎవరైనా వుంటే వారిని సీఆర్పీలు, అంగన్వాడి కార్యకర్తలు గుర్తించి తమకు సమాచారం తెలియజేయాలని కోరారు. సర్వేలో తిరుమలగిరి మండల సిఆర్పి ఎర్రమల్ల నాగ సిద్ధార్థ, అంగన్వాడి టీచర్ జ్యోతి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా శారాజి పేటలో క్రీడోత్సవాలు

**క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రధాన ఉపాధ్యాయుడు**



**ఆలేరు, జనవరి 23 (ప్రజాజ్యోతి ):**

జనవరి 20 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు మండలం శారాజి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పీడ పోటీలు నిర్వహించారు. క్రీడలను ప్రారంభించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్యోతిరాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, శారీరక ప్రభుత్వానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్, ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, నసిరుద్దిన్, రామ్ చందర్, శ్రీనివాస్, కాంతారావు, కృపాకర్, దయాకర్, సంగీత, దివాకర్, ఎలేంద్ర తదితరులు ఉన్నారు.

## వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై అవగాహన



**పెన్ పహాడ్ మండలం జనవరి 23 (ప్రజా జ్యోతి):**

వరిలో డ్రం సీడర్ & వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్ & ఎ. కిరణ్ తెలిపారు. గురువారం పెన్ పహాడ్ మండలంలోని దూపహాడ్, గ్రామంలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు పై చేసే రైతులకు వరి లో డ్రం సీడర్ & వెదజల్లే పద్ధతుల వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు. కార్యక్రమంలో కే . వి.కే– శాస్త్రవేత్తలు డి.నరేష్, & ఎ.కిరణ్, రైతులు దొంగిరి అరవింద్, సైదులు, రాములు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



**నకిరేకల్, జనవరి 23 (ప్రజా జ్యోతి)**

ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ క్యాట్ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో నకిరేకల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. క్యాట్ ఫలితాలలో తమ పాఠశాల నుండి 29 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక విద్యావిధానాలకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించడంలో శ్రీ చైతన్య ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థి మీదో వికాసానికి ఎంతగానో సహకరిస్తాయన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్య నేర్చుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆఐ సుజాత, హై స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, డీన్ కాటమరాజు, సి బ్యాచ్ ఇంచార్జి సుష్మ, ఒలంపియాడ్ ఇన్చార్జి మారుతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

### ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య

**ఆలేరు, జనవరి 23 (ప్రజాజ్యోతి):**



జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య గురువారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 11 గంటలకు శిశు, బాలికల అనే అంశంపై ముఖ్య అతిథులు మాట్లాడనున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సెమిస్టర్ ఫలితాలలో శ్రీ నవభారత్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**భువనగిరి,జనవరి 23 (ప్రజాజ్యోతి)**




బుధవారం,మహాత్మాగాంధీ యూనివర్సిటి ప్రకటించిన డిగ్రీ, రెగ్యులర్ 5వ,3వ,1వ సెమిస్టర్ ఫలితాలలో భువనగిరి పట్టణం లోని శ్రీ నవభారత్ డిగ్రీమరియు పీ.జి కళాశాల,విద్యార్థులు ఇద్దరు 10/10 SGPA★లు సాధించి ★యూనివర్సిటీ స్థాయి లో టాప్ లో నిలిచి తమ సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిధిగా విచ్చేసిన కళాశాల,డైరెక్టర్ పులుగం నరసింహ రెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మెమొంటో లతో అభినందించారు.అఫ్రిన్ సుల్తానా (10/10)(బి జెడ్ సి ) 5 వ,సెమిస్టర్,మదాను అభిషేక్ (10/10)(ఎం ఎస్ డి ఎస్ )సెమ్ -3 ఉగ్గి కావ్య (9.88(బి కాం,సి ఏ )5వ సెమ్ ఎదునూరి , ప్రవళిక(9.88) (ఎం ఎస్ డి ఎస్ )3వ సెమ్,నాజీయ (9.84)బి జెడ్ సి 3వ సెమ్, జానకి వర్శశ్రీ (9.84)(ఎం ఎస్ సి ఎస్ ) 5వ సెమ్ జిన్న ప్రశాంతి (9.84 (ఎంపీసీఎస్ )3వ సెమ్ నుగురు సోనియా(9.76) బి,కామ్,(CA) 5వ సెమ్ సబీన నిధా(9.76) బి కామ్, సి,ఏ 5వ సెమ్ మలుగ శ్రీలత (9.72) ( ఎంపీసీఎస్ )3వ సెమ్ ధీరవథ్ జితేందర్ (9.72) బి,కామ్ (సి ఏ )1వ సెమ్, చింతల రాజేశ్వరి (9.68) బి కామ్ (సి ఏ )3వ సెమ్ జివిలికపల్లి మేఘన (9.68) బి కామ్ (సి ఏ ) 1వ సెమ్ బొచ్కర్ భవ్యశ్రీ (9.68) (బి జెడ్ సి )1వ సెమ్,భొడపట్ల పూజిత (9.68) (బి జెడ్ సి ఎస్ )1వ సెమ్,మల్లెల వర్షశ్రీ (9.64) బి కామ్ (సి ఏ )3వ సెమ్,అవధూత పూజ (9.6), బి కామ్ (సి ఏ )5వ సెమ్,చల్ల భార్గవి (9.6)(బి జెడ్ సి )5వ సెమ్ లతో పాటుగా 9.50 ఎస్ జి పి ఏ,కు పైగా 33 మంది విద్యార్థులు మరియు 9.00 ఎస్ జి ఏ కు పైగా 100 మంది విద్యార్థులు ర్యాంక్ లు సాధించటమే కాకుండా మరెందరో,ఉత్తమ ఫలితాలు సాధించారాని తెలియజేస్తూ వారిని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ అభినం దించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయిలో మా కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం మా నవభారత్ డిగ్రీ పీజీ కళాశాల కే గర్వ కారనమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఎల్లేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జాతీయ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు ఎంపికైన నిరుపేద విద్యార్థిని

**హాలియా, జనవరి23 (ప్రజాజ్యోతి)**



సౌత్ జోన్ జాతీయ విశ్వవిద్యాలయాల స్థాయి మహిళా క్రికెట్ పోటీలకు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పరిశాల శ్వేత ఎంపికైంది. నిరుపేద కుటుంబానికి చెందిన పరిశాల శ్వేత గతంలో పాఠశాల స్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రాణించింది.ఈనెల 24 నుండి 29 వరకు కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పరిశాల శ్వేతకు చిన్నతనంలోని తండ్రి కోల్పోవడంతో తల్లి లక్ష్మి వ్యవసాయ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. శ్వేత ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రధమ సంవత్సరం చదువుతుంది. శ్వేత ఇప్పటికే పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని పలు విజయాలు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు మైసూరు వెళ్లేందుకు ఆర్థిక చేయూతను అందించాలని కోరుతున్నారు.

## భువనగిరిలో జరిగే డప్పు కళాకారుల ప్రదర్శనకు మాదిగలు తరలిరావాలి

**ఆలేరు, జనవరి 23 (ప్రజాజ్యోతి):**



ఆలేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్, కళా సంస్కృత అనుబంధ సంఘల ఆధ్వర్యంలో ఆలేరు రహదారి బంగ్లా లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదీన హైదారాబాద్ లో జరుగే వేయి గొంతులు–లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడంలో భాగంగా ఈనెల 27వ తేదీ యాదాద్రి భువనగిరి జిల్లాలో డప్పు కళాకారుల ప్రదర్శన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అలేరు మండలంలోని ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పులతో అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు కందుల శంకర్ మాదిగ, మోత్కురి ఐలయ్య మాదిగ, తాటికాయల నరేందర్ మాదిగ, గుడెపు మధు మాదిగ, స్టేట్ కోఆర్డినేటర్ ఎర్ర సూర్యం మహేందర్ మాదిగ, కరుణాకర మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు రమేశ్, గంద మల్ల నవీన్, తిప్పరం మల్లేష్, సుక్క సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష పదవికి జలంధర్ రెడ్డి రాజీనామా

### నేడు హైదరాబాద్ లో తెలంగాణా బడ్జెట్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్ ఆవిర్భావం

**భువనగిరి,జనవరి 23 (ప్రజాజ్యోతి)**



ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా,చేసినట్లు భువనగిరి పట్టణం లో ఉన్న విజ్ఞాన్,విద్యాసంస్థల అధినేత పగిడాల జలంధర్ రెడ్డి నేడు ప్రకటన లో తెలిపారు.అదే విధంగానేడు శుక్రవారం రోజున ఉదయం,11 గంటలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ బడ్జెట్,పాఠశాలల మరో కొత్త సంఘం ఆవిర్భావం కానుందని అన్నారు.హైదరాబాదులోని తుర్కయంజాల్ శుభం కన్వెన్షన్,హాల్లో తెలంగాణ రాష్ట్రంలోని,ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు,25 జిల్లాల పాఠశాలల ప్రతినిధులు హాజరై,మరో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సంఘం ఆవిర్భావానికి ముఖ్య అతిథిగా బీసీ సంఘంజాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు,ఆర్ కృష్ణయ్య , కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి,నారాయణరెడ్డి ఎమ్మెల్సీ,ఏవి,ఎన్ రెడ్డి ఏఐసిసి కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి,హాజర వుతారని తెలిపారు.ఈ సంఘం, ఆవిర్భావం తెలంగాణ రాష్ట్రంలోని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను,అందించడానికి,తల్లి దండ్రులకు,అందు బాటులో ఫీజులను ఉంచడానికి ,బడ్జెట్ పాఠశాల సంఘం హామీ ఇస్తుందని తెలిపారు.అలాగే బంగారు తెలంగాణ, పునర్ని ర్మాణంలోవిద్యార్థులను కంకణ బద్ధులను చేసి,తెలంగాణ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.ఈ సంఘం ఆవిర్భావానికి నేడు ప్రతి జిల్లాలోని,పాఠశాల వ్యవస్థా పకులు అందరూ తరలి రావాలని పిలుపు నిచ్చారు. నేటి నుండి ట్రస్మా సంఘానికి తనకు ఎలాంటి సంబంధం, లేదని తెలిపారు.

## దొంగల హల్ చల్...

### –రైతు నుండి లక్ష నలభై వేలు నగదు అపహరణ

**హుజూర్ నగర్ జనవరి 23(ప్రజా జ్యోతి)**




పట్టపగలే నగదు దొంగిలించిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. గురువారం మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన రామయ్య గతంలో బ్యాంకులో బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాన్ని తీసుకున్నాడు రెన్యువల్ చేసుకోవడం కొరకు మిర్యాలగూడ రోడ్ నందు ఉన్న యూనియన్ బ్యాంక్ కు వెళ్ళగా బ్యాంకు మేనేజర్ రెన్యువల్ కు కొన్ని నెలల గడువు ఉందని చెప్పడంతో తిరిగి మరల అమరవరం గ్రామానికి వెళ్తుండగా మార్గం మధ్యలో లింగగిరి రోడ్డు నందు పొంచర్ల వైన్స్ వద్ద బండి ఆపి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనంలో ఉన్న లక్ష 40 వేల నగదును అపహరించారని బాధితుడు హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**– చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు**

**– డాక్టర్స్ అటెండన్స్ రిజిస్టర్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**– గైర్హాజరు అయిన వైద్యులకు, సిబ్బంది కి షోకాజ్ నోటీసులు జారి**

**– డాక్టర్ వివేక్ (జనరల్ సర్జన్), డాక్టర్ గీత (నాచురోపతి), కాంపౌండర్లు అశ్విని, మెర్సీ లకు షోకాజ్ నోటీస్ లు జారీ**

*యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు*



చౌటుప్పల్ జనవరి 23 ( ప్రజా జ్యోతి ) డాక్టర్లు, సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. డాక్టర్ అటెండన్స్ రిజిస్టర్ ను, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. విధులకు గైర్హాజరు అయిన డాక్టర్ వివేక్ (జనరల్ సర్జన్), డాక్టర్ గీత (నాచురోపతి), కాంపౌండర్లు అశ్విని, మెర్సీ లకు షోకాజ్ నోటీస్ లను జారీ చేశారు. తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్స్ కి, వైద్య సిబ్బంది కి చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్స్, సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆస్పత్రి పూర్తిగా కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు. డాక్టర్లతో, వైద్య సిబ్బందితో, రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హాస్పిటల్ కి వచ్చిన వారికి బెడ్ పై పిల్లో, బెడ్ షీట్ లు ప్రతిరోజు తప్పని సరిగా మార్చాలన్నారు. ఫార్మాసిస్ట్ తో మాట్లాడి సరిపడా మందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు. నాచురోపతి డాక్టర్స్ విధులకు హాజరు కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులను ప్రవేట్ ఆసుపత్రులకు, ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలనుంచి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించాలని, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అంకితభావంతో వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 100 పడకల హాస్పిటల్ కొత్త భవనం నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. నూతన భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు కాంట్రాక్టర్ ని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, డాక్టర్ అలివేలు తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**తమ పేరు రాలేదని ఎవరు ఆందోళన చెందొద్దు**

**నిరంతర ప్రక్రియగా పథకాలు అందిస్తాం**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్**





*సంస్థాన్ నారాయణపురం, జనవరి 23, (ప్రజాజ్యోతి ):*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం జరిగిన గ్రామ సభలో కలెక్టర్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. ఉదయం నుంచి గ్రామ సభ జరుగుతుండగా పలువురు సంక్షేమ పథకాలపై అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం పలుమార్లు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు అందడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రజలెవరు ఆందోళన చెందవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నిరంతరం అందిస్తామని వివరించారు. ఈ లిస్టులలో తమ పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దన్నారు. మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని తప్పనిసరిగా విచారణ చేసి పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. అప్పటివరకు ఆందోళన చెందిన ప్రజల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జయ శ్రీ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, వ్యవసాయ అధికారి పావని, వెలుగు ఏపీఓ యాదగిరి, ఉపాధి హామీ పథకం అధికారి ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**ఎంపీడీవో కాళ్లు మొక్కిన బిఆర్ఎస్ నాయకుడు తెలంగాణ బిక్షం**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం ఎంపీడీవో మోహన్ కుమార్ కాళ్లు మొక్కారు. సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా పథకాలు అర్హులైన వారికి ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని పలువురు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన టిఆర్ఎస్, సిపిఐ, బిజెపి నాయకులు ప్రజల తరపున అధికారులను నిలదీశారు. గతంలో రాజకీయ నాయకులు మోసం చేశారని, అధికారులై నా నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేయవద్దని కోరుతూ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కాళ్ళు మొక్కారు. సంక్షేమ పథకాలలో ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామని, పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రత్యేక అధికారి ని జయశ్రీ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్ లు సూచించారు. ఇందిరమ్మ భరోసా పథకంలో కొందరు ఉపాధి పనికి వెళ్లకుండా వారి పేరున ఇతరులు పనిచేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు ఏపూరి సతీష్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సిపిఐ నాయకుడు చిలువేరు అంజయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకే అందించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గుండమల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు చదవడం వల్ల ఉపయోగం లేదని, మంజూరైన వారి పేర్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 నుంచి ఫైనల్ లిస్టు ప్రకటిస్తామని ఒక దిక్కు చెప్పుకుంటూ మరోసారి దరఖాస్తులు పెట్టాలని ఎలా సూచిస్తారని ప్రశ్నించారు. బిజెపి నాయకుడు సూరపెల్లి శివాజీ, పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులను సంక్షేమ పథకాలపై ప్రశ్నించారు. ఎప్పుడూ దరఖాస్తులు పెట్టుకోవడం తప్ప పథకాలు అందించడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సభలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉప్పల లింగస్వామి, కొండేటి నరసింహ, ఉప్పరమోని యాదయ్య, జక్కిడి యాదిరెడ్డి, చిలువేరు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సభ అనంతరం సంక్షేమ పథకాల కోసం వందలాది దరఖాస్తులు అందజేశారు. గ్రామ సభలు పూర్తిగా పోలీసుల రక్షణలో నడిపిస్తుండటం విశేషం. అధికారులను సంక్షేమ పథకాలపై నిలదీస్తున్న సమయంలో పోలీసులు రక్షణగా నిలుస్తున్నారు.

## ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలి

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**



*భూదాన్ పోచంపల్లి, జనవరి 23 (ప్రజాజ్యోతి )*

మండల పట్టణ కేంద్రంలోని ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. పోచంపల్లి పట్టణ సిపిఎం కార్యాలయంలో గురువారం రోజున పట్టణ పాతబస్తీ ఏరియా సిపిఎం శాఖ సమావేశం పోన్నమోని కృష్ణ అధ్యక్షతన జరగగ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి పట్టణానికి అనేక సంవత్సరాలుగా ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి, రాష్ట్రాల నుంచి అనేకమంది పేదలు, చేనేత కార్మికులు, నిరుపేదలు పొట్ట చేత పట్టుకొని వలస వచ్చి ఈ ప్రాంతంలోనే నివసిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని కానీ వారందరికీ నిలువ నీడ లేక, సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లల్లో ఉంటూ ఇండ్ల కిరాయిలు చెల్లించలేక, సరైన ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తమ ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన మాట ప్రకారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పట్టణ కేంద్రాల్లో కూడా ప్రారంభించి అందరికీ ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం సిపిఐ పార్టీకి రాజీనామా చేసి సిపిఎంలో చేరిన బైర్ జంగయ్య గౌడ్ , గునిగంటి నర్సింహ గౌడ్ , పెరమళ్ళ వీరన్నన్ , కంసాని యాదగిరి , మాచర్ల కృష్ణానందం, పోతగల్లా అనసూయ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి బుగ్గ లక్ష్మయ్య సభ్యులు పుడుత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

**నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**



*భూదాన్ పోచంపల్లి, జనవరి 23 (ప్రజాజ్యోతి )*

నేతాజీ చేసిన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని సమస్యల పట్ల యువత నేతాజీ స్ఫూర్తితో పోరాటం చేయాలని గౌరవ అధ్యక్షులు తడక వెంకటేష్ నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సుబాష్ చంద్ర బోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రగ్మా హాస్పిటల్, లాలీత్యం పిల్లల హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పట్టణ, మండలంలోని వివిధ గ్రామల నుంచి వచ్చిన 500మంది రోగులకు స్త్రీల వైద్యా నిపుణురాలు డాక్టర్ సంధ్య విక్షిత, రీటా అగర్వాల్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ మధులాల్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్ రెడ్డి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్, జనరల్ ఫిజీషియన్ అండ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ క్రాంతి పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు సార బాలయ్య గౌడ్ ఉపాధ్యక్షులు డబ్బికార్ సాహేష్ కుమార్ వేముల పాండు కుడికాల రాంనర్సింహ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్ కోశాధికారి వంగూరి రాజు క్రీడల కార్యదర్శి శెట్టి నాగరాజు ముదిరాజ్ క్రీడల సహాయ కార్యదర్శి మన్నం ప్రసాద్ సంస్కృతిక సహాయ కార్యదర్శి కొండ భాస్కర్ సహాయ కార్యదర్శిలు చెరుకు ఆనంద్ గౌడ్ వంగూరి పాండు గుణిగంటి వెంకటేష్ గౌడ్ పండుగ ప్రభు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ సహాయ కార్యదర్శి చెరుకు నవీన్ గౌడ్ క్రీడల సహాయ కార్యదర్శి వంగూరు శేఖర్ సంస్కృతిక కార్యదర్శి కీర్తి సంజీవ సంస్కృతిక సహాయ కార్యదర్శి తన్నీరు ధీరజ్ గౌడ్ గౌరవ సభ్యులు తడ్క గౌరీ శంకర్ మక్తాల వెంకటేశ్వర్ సభ్యులు కీర్తి శేఖర్, సబ్బు గారి శంకర్, వంగూరి శ్రావణ్, మక్తల జగన్ పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి దినపత్రిక డైరీ ఆవిష్కరణ

– ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర కీలకం

– పత్రిక రంగంలో ప్రజా జ్యోతి నూతన ఒరవడిని సృష్టించింది

చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణ,ఎంపీడీవో సందీప్ కుమార్



చౌటుప్పల్, జనవరి 23 ( ప్రజా జ్యోతి )

ప్రజా స్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపీడీవో సందీప్ కుమార్లు లు అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపీడీవో సందీప్ కుమార్ లు ప్రజా జ్యోతి నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించి మాట్లాడారు.. ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలు అందించడంలో ప్రజా జ్యోతి వారధిగా పనిచేస్తూ ప్రత్యేకతను సంతరించుకున్నదని, నిజాలను నిర్భయంగా రాయడంలో తనదైన శైలిని ప్రదర్శిస్తూ, ప్రతిరోజు వచ్చే స్పెషల్ ఎడిషన్ ను ప్రజలకు అందించడంలో కొత్త కోణాన్ని ఆవిష్కరించిందని పేర్కొన్నారు. పత్రిక రంగంలో ప్రజా జ్యోతి నూతన ఒరవడిని సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా జ్యోతి విలేకరి బొమ్మ మల్లేష్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఎంపీవో అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్వాయి రమాదేవి, చింతల శ్రీకాంత్, పాల్వాయి సతీష్ కుమార్, మారం జలందర్ రెడ్డి, ఏర్పుల విజయ్ పాల్గొన్నారు.

## అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ ను కలసిన అనిల్ కుమార్



హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి)

తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్ రెడ్డిని ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టె బోయిన అనిల్ కుమార్ గురువారం హైదరాబాద్ లోని హై కోర్ట్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా అనిల్ కుమార్ చేపడుతున్న సామాజిక సేవలు,యువత పేద వర్గాల ప్రజల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.న్యాయవాద వృత్తి లో పేరు ప్రఖ్యాతలు సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50కిలోల బియ్యం సహాయం



రాజపేట, జనవరి 23 (ప్రజా జ్యోతి)

ఇటీవల మరణించిన గౌటే (కోట మర్రి) బాలయ్య కుటుంబానికి గురువారం కాంగ్రెస్ నాయకుడు గౌటె లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌటెరాజు, సున్నంబట్టి నరసయ్య, గౌటె బాల నరసయ్య, గౌటె చంద్రయ్య, పుంటి కూర మంకయ్య, వరిమడ్ల కనక య్య, గౌటె కృష్ణ, గౌటె సతీష్, ఎన్నాబోయిన వెంకటేష్, గౌటె భాస్కర్, గౌటె అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు







చిట్యాల డిసెంబర్ 23 ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని రాష్ట్ర మహిళ ,శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ,నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు.ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా గురువారం ఆమె చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు . రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని నిరుపేద కూలీలు 2023- 24లో ప్రతినెల 20 రోజులు పని చేసిన ఉంటే రెండు విడుతలుగా 6000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారికి ,అలాగే కార్డులలో ఎవరి పేరైనా చేర్చాల్సి వస్తే దరఖాస్తు చేసుకున్న, అర్హతను ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు .ప్రజా పాలన ,మీసేవ, గ్రామసభల్లో దరకాస్తూ చేసుకున్న వారందరికీ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల లోభాగంగా గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వస్తాయని, ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం గుర్తించిన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఇండ్లు, ప్లాట్లు, రాళ్లు, రప్పలు, కొండలు ఉన్న భూములకి రాదని, సేద్యం చేసే వ్యవసాయ యోగ్యమైన భూమికి వస్తుందని ఇవన్నీ నిరంతర ప్రక్రియ అని, ఈ నెల 26 నుండి ఈ నాలుగు పథకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తదితర పథకాల కింద గ్రామ సభలలో చదువుతున్న జాబితా ఖరారు అయినది కాదని స్పష్టం చేశారు. ప్రజా పాలన, ప్రజావాణి, కులగనన ,గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే చదవడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏ ఒక్కరికి రేషన్ కార్డు కానీ ,ఇందిరమ్మ ఇండ్లు గాని మంజూరు చేయలేదు అన్నారు. కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురికా వద్దన్నారు .రేషన్ కార్డులకు కూడా ఇది వరకే ఈ సేవ ,ప్రజా పాలన, మండలాల లో సమర్పించిన దరఖాస్తులు ,ప్రస్తుతం కొంతమంది గ్రామసభల్లో కూడా ఇస్తున్నారని వాటిని స్వీకరిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామసభలు అయిపోయిన తర్వాత కూడా వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపిడిఓ కార్యాలయం లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా స్థలం వేరే చోట ఉండి దరఖాస్తు దారువేరే చోట ఉన్నట్లయితే స్థలమున్నచోటికి దరఖాస్తు బదలాయింపు చేయడం జరుగుతుందని, ఈ పథకాలను నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు మాత్రమే గ్రామసభలు నిర్వహిస్తామని, ఇది చివరి అవకాశం కాదని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్, ఎమ్మార్వో జీ కృష్ణ నాయక్,ఎంపీ ఓ సత్యనారాయణ, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, పంచాయతీ సెక్రెటరీ కంచర్ల గౌతంరెడ్డి, నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి,మర్రి జలంధర్ రెడ్డి, రమణారెడ్డి, లింగస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా: పల్లె సంతోష్ గౌడ్



రాజపేట, జనవరి 23 (ప్రజా జ్యోతి)

గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో సమర్పించిన నివేదికలు పూర్తిగా తప్పులు తడకగా మారిందని రాజాపేట టిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ విమర్శించారు. గురువారం రఘునాథపురం గ్రామంలో జరిగిన గ్రామ సభలో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం అప్లికేషన్లు తీసుకొని దాదాపుగా సంవత్సరం తర్వాత ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన వారిని ప్రస్తుత గ్రామసభల్లో సమర్పించిన నివేదికలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని అధికారులను నిలదీసినట్లు తెలిపారు. ఈ నివేదికలు పూర్తిగా వాస్తవానికి భిన్నంగా ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులను జాబితాలో చేర్చి అర్హత ఉన్న వారిని జాబితా నుంచి తొలగించడం జరిగిందని అంతేకాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ప్రకటించిన జాబితా కూడా పారదర్శకంగా లేదని దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులదేనన్నారు. వీటిని వెంటనే సరిచేసి మరొక జాబితాన్ని విడుదల చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. జాబితాలో పేరు లేని వారు మరొకసారి అప్లికేషన్ ఇవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది కేవలం ప్రజలను మభ్య పెట్టడం కోసమే కాకుండా మరొకసారి ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందని కేవలం రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల కోసమే ప్రభుత్వ ఈ నాటకాలాడుతుందని దీనిని ప్రజలు ఎవరూ కూడా నమ్మే పరిస్థితి లేదని సంతోష్ అన్నారు . నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఆత్మీయ భరోసాల కోసం అర్హులను ఎంపిక చేసి జాబితాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హుల జాబితాలో అవకతవకలకు పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఒంటి కాలిపై నిలబడి ఆరో రోజు కొనసాగించిన రైతుల నిరసన..



రాజపేట, జనవరి 23 (ప్రజా జ్యోతి)

కాళేశ్వరం నీరు 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి వచ్చేవరకు గొలుసుకట్టు చెరువులు నింపే వరకు మడమతిప్పే ప్రశ్నే లేదని రాజపేట మండల రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకల జశ్వంత్ తెల్చి చెప్పారు. గురువారం రాజపేట మండలంలో ఆరవ రోజు వివిధ గ్రామాల రైతులు ఒంటి కాలు పై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రాజాపేట మండలంలోని 15 ప్యాకేజీ కాల్వ ద్వారా అన్ని చెరువులను నింపాలని రైతులను ఆదుకోవాలని, మాట నిలబెట్టుకోవాలని ఒంటి కాలు పై నిలబడి నిరసన తెలిపారు. పాముకుంట రైతులు గుంటి బీరప్ప గౌడుగు బాలయ్య ముల్లగూడెం నుండి రైతు మహేందర్ రెడ్డి సింగారం నుండి బోనాల వెంకటయ్య కురారం గ్రామస్తులు రేణిగుంట గ్రామస్తులు రైతులు దూది వెంకటాపురం నుండి రైతులు, గుంటి మధుసూదన్ రెడ్డి, కాకర్ల ఉపేందర్, బెడిద వీరేశం, బొంగోని ఉప్పలయ్య పాల్గొని నిరసన తెలిపారు. వెంటనే మాట నిలబెట్టుకుని సాగునీరు అందిస్తే చెయ్యెత్తి మొక్కుతామని, లేకపోతే ఆందోళన తీవ్రం చేయనున్నట్లు హెచ్చరించారు.

# గందరగోళంగా గ్రామసభలు

### ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

### తాసిల్దార్ వాజిద్ అలీ

*కోదాడ టౌన్, జనవరి 23 ( ప్రజా జ్యోతి):*

ప్రజా పాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి, కూచిపూడి, కూచిపూడి తండా, చిమిరియాల గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలలో పాల్గొని మాట్లాడారు. ముందుగా తొగర్రాయి గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన అర్హుల లిస్టును అధికారులు చదివి గ్రామస్తులకు వినిపించగా వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని ఆరోపిస్తూ ఆందోళన చేస్తూ అధికారులను ప్రశ్నించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ సీఐ రజితారెడ్డి తన సిబ్బందితో కలిసి పరిస్థితిని చక్కదిద్దారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అధికారులు లిస్టులో ఉన్న పేర్లను చదవగా నా పేరు ఎందుకు రాలేదని అధికారులను నిలదీశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మంగళ్ తండా



గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన లిస్టు లోని పేర్లను చదవగా అధికారులు సర్వే చేశారు గా మా పేర్లు ఎందుకు రాలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలోని రైతు వేదికలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు కొంతమందికి కేటాయించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో గ్రామ సభలో వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటుచేసి సమన్వయం చేయడంతో గ్రామస్తులు సహకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీ ఓ పాండురంగన్న, ఆర్ ఐ రాజేష్, ఏపీఓ టానియా, ఇరిగేషన్ ఏఈ మహేష్,కార్యదర్శులు జానీ పాషా, మున్వర్ పాషా, అవినాష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడికి సన్మానం



*రామన్నపేట జనవరి 23 ప్రజా జ్యోతి*

రామన్నపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఆంధ్రప్రభ రిపోర్టర్ కుకుడాల మహేందర్ రెడ్డికి వెల్లంకి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐటి పాముల పెద్దులు, సీనియర్ నాయకులు దొమ్మాటి లింగా రెడ్డి, పోశబోయిన పరమేశ్, పర్నె వెంకట్ రెడ్డి,సాగర్ల సైదులు, నిమ్మల మధు,తాటిపాముల కిరణ్ గౌడ్,రుద్ర వెంకటేష్, కరకంటి నరేష్, కరకంటి వెంకటేష్, పాల్గొన్నారు .

# రసాభసాగా కొనసాగిన కోటమర్తి ప్రజా పాలన గ్రామసభ

*అడ్డగూడూర్ జనవరి 23 (ప్రజా జ్యోతి)*



అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక జాబితాలో పేర్లు రాలేని వారు అధికారులను నిలదీశారు. సంక్షేమ పథకాల అమలు పేరిట రాజకీయాలు చేయడం ఏమిటని పలువురు విరుచుకుపడ్డారు.అర్హత ఉన్న వారిని గుర్తించకుండా అనర్హులను అర్హులుగా గుర్తించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారే ఎక్కువగా ఉన్నారు. అర్హులుగా ప్రకటించారు తప్ప అమలులో ఎంత రాజకీయం జరుగుతుందో వచ్చే ఇండ్లు ఎన్నో అందులో ఎవరికి దక్కుతాయో అనే ఆందోళనలో ఎవరిని పైరవీలకు మచ్చిక చేసుకోవాలో ఇప్పటినుంచి ప్రయత్నాలు జరుగుతున్నయని ప్రచారం. గ్రామసభలో టెంటు వేశారే తప్ప ఒక్కరు కూర్చొని లబ్ధిదారుల ఎంపికపై ఆమోదం తెలుపలేదని గ్రామస్తులు తెలిపారు. మొదటి నుండి గొడవలతోనే జరిగిన గ్రామసభ నామమాత్రంగానే సాగిందని గ్రామస్తులు తెలియజేశారు.

# మార్కెట్ కమిటీ చైర్మెన్ వైస్ చైర్మెన్ ని ఘనంగా సన్మానం

### టీ.పీ సీ.సీ. అధికార ప్రతినిధి మేడి. రవిచంద్ర

*రామన్నపేట జనవరి 23 ప్రజా జ్యోతి*



వలిగొండ రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీప్రమాణ స్వీకారంలో పాల్గొని చైర్మెన్ బీమా నాయక్ వైస్ చైర్మెన్ సిరిగి రెడ్డి మల్లారెడ్డి ని కలిసి ఘనంగా సన్మానించిన ★★తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర . ఈ కార్యక్రమం లో రామన్నపేట పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరుద్దీన్, పున్న రమేష్, పిట్టా వెంకట్ రెడ్డి, కోళ్ల దనేష్, రాచకొండ యాదగిరి ,వంగాల శ్రీనివాస్ , బత్తుల వినోద్ ,కొమ్ము శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

### అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే వార్డు సభలు

### 31 వ వార్డు సభలో అదనపు కలెక్టర్ పి రాంబాబు



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 23(ప్రజాజ్యోతి):*

అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసే క్రమంలో జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు చదివిన జాబితాలో పేర్లు లేని వారు మరల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ ఒక్క రోజుతో ఆగదని నిరంతరం కొనసాగుతుందని అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.వార్డులో నిజమైన అర్హులను గుర్తించే అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు.జాబితాలో పేర్లు లేని వారు మరల దరఖాస్తులు చేసుకుంటే అధికారులు పరిశీలిస్తారని తెలిపారు.అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావీద్,వార్డు అభివృద్ధి అధికారిని కవిత,జ్యోతుల శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 23(ప్రజాజ్యోతి):*

రోడ్డు భద్రత మాసోత్సవల్లో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో ఎంఏఎం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఇందులో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ లైటు వెలిగితే దేనికి సంకేతం? జీబ్రాలైన్ యొక్క ఉద్దేశం ఏమిటి ? ట్రాఫిక్ లో రెడ్,ఎల్లో లైట్ దేనినీ సూచిస్తుంది? పలు అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉత్సాహం పట్ల ట్రాఫిక్ ఎస్ఐ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా తమ చుట్టూ ఉన్న వారిని కూడా అలా ప్రోత్సహించాలని సూచించారు.18 ఏళ్ల లోపు విద్యార్థులు డ్రైవింగు దూరంగా ఉండాలని ఉద్బోధించారు.మొత్తం 200 మంది విద్యార్థుల్లో 40 మంది విద్యార్థులు క్విజ్ పోటీలో పాల్గొన్నారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రిన్సిపల్ ఏకయ్యతో కలిసి ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

### వలిగొండ-రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి



*రామన్నపేట జనవరి 23 ప్రజా జ్యోతి*

రామన్నపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని వలిగొండ, రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. గురువారం మార్కెట్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనతో పాటు డైరెక్టర్లు దిండిగాల సత్తయ్య, పెద్దగోని వెంకటేశం, గొగ్గనపల్లి నరేందర్ రెడ్డిలను రామన్నపేట మండలానికి చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆయనను గజమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో సింగిల్ విండో చైర్మన్ సంద్యాల బిక్షం రెడ్డి, గంగుల వెంకట రాజి రెడ్డి, పున్న రమేష్ ,బత్తుల కృష్ణ, గుత్తా నర్సిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి, గొగ్గలపల్లి యాదిరెడ్డి, ఎండి రెహాన్ ,వనం చంద్రశేఖర్,గోదాసు పృథ్వీరాజ్ ,ఎండి జమీరుద్దీన్,ఎండి అక్రమ్, పిట్ట వెంకటరెడ్డి,బత్తుల నవీన్ కుమార్, నోముల ప్రవీణ్,నల్ల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# నేతాజీ 128 వ జయంతి

*సంస్థాన్ నారాయణ పురం, జనవరి 23, (ప్రజాజ్యోతి ) :*



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుక ల ను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నిర్వహించింది. గురువారం సిపిఐ పార్టీ నాయకులు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశ స్వాతంత్రం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప మహనీయుడు నేతాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, పట్టణ సహాయ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, నాయకులు సింగపంగ మల్లయ్య, వీరమల్ల యాదయ్య, గడ్డం యాదగిరి, పల్లె రాములు, చింత కింది ముత్తయ్య పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందించాలి

### అడ్డగూడూరు బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు



*అడ్డగూడూరు జనవరి 23 (ప్రజా జ్యోతి)*

అడ్డగూడూరు మండలంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు మాత్రమే అందించాలి అలా కాకుండా దొడ్డి దారిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సభలో లబ్దిదారులుగా ఆ పార్టీకి చెందిన వారి పేర్లని ప్రకటించడం జరుగుతుంది. గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేసిన ప్రభుత్వ అధికారులు ఇల్లు లేని పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు గ్రామ సభలోనే వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలి కానీ తూతూ మంత్రంగాక గ్రామసభలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగూడూర్ మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలారా మీ మీ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులను సేకరించి సరైన లబ్దిదారులను గుర్తించి అట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట గతంలోనే దరఖాస్తులు స్వీకరించి ప్రజలను మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోమనడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క చేతగానితనమని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నారని ఇలాగైతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.